# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 35 | వరంగల్ | మంగళవారం, 14 అక్టోబర్ 2025 | పేజీలు : 02


# మట్టి మాఫియా!

■ ప్రభుత్వ ఆదాయానికి గండి ■ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దందా!

**పాలకుర్తి వాణి, పెదవంగర :** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో అధికారుల వైఫల్యంతో మట్టి మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొందరు అక్రమ మట్టి దందాను చేపడుతున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ప్రైవేట్ వ్యవస్థకు దారి మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టింపు లేనట్లుగా చూసి చూడనట్లుగా ఉంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి 2000 చలానా కట్టి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రైవేట్ గా మట్టి మాఫియాను కొనసాగిస్తున్నారు. మరి ఈ దళారి వ్యవస్థను ఆపేదెవరు అడ్డుకునేది ఎవరని ప్రజలు వాపోతున్నారు. ఈ వ్యవహారంలో ప్రైవేట్ దందాలకు తెర లేపుతూ కొందరు మాఫియా దళారులు అధికార యంత్రాంగాన్ని బురిడీ కొట్టించి నమ్మిస్తున్నారు. ఎస్సారెస్పీ కాల్వకు ఉన్న మట్టిని మొత్తం గద్దల్లాగా తోడిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి ఎస్సారెస్పీ కెనాల్ పెద్దవంగరకు వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.



## అసలు అధికారులకు ఏమైంది?

మరి ఈ పరిస్థితి ఎందుకు దాపురించింది.. అధికార యంత్రాంగం లోపమా? లేదా అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా ఈ దళారి వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చి పేద ప్రజలకు లబ్ధి జరిగేలా చూడాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికార సిబ్బంది మట్టి అక్రమార్కులను అడ్డుకునేందుకు అధికారుల మధ్య సమన్వయం కొరబడిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏ రోజు కూడా ఎస్సారెస్పీ సిబ్బంది గానీ రెవెన్యూ సిబ్బంది కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం, క్షేత్రస్థాయిలో అక్రమ రవాణాలను అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



# వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు

### విశ్వనాథపురంలో జింక మృతి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** వేటగాళ్ల ఉచ్చులో పడి వన్యప్రాణాలు వదులుతున్నాయి. స్టేషన్ ఘనపూర్ మండలం విశ్వనాథపురంలో వేటగాళ్ల ఉచ్చులో పడి ఓ జింక మృతి చెందింది.

# సీపీఆర్‌తో గుండెకు రక్షణ

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమం పై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13 నుండి 17 వరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమం పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండెపోటుకు గురైన వారిని సి.పి.ఆర్.తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు , సిపిఆర్ శిక్షకులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## ప్రజల అభిప్రాయాలే కాంగ్రెస్ లక్ష్యం..!

■ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి




## ముగిసిన సంఘటన్ సృజన్ అభియాన్

■ పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులు




## స్థానిక న్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

■ స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి ఇందిర

# ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, జనగామ:** గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి 38 దరఖాస్తులు స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. లింగాల ఘన్పూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు నడిగోటి సోమయ్య తన దరఖాస్తు అందిస్తూ.. సర్వే నెంబర్ 263 పట్టా భూమిలో 25 ఎకరాల భూమి ఉందని, 1938లో వర్షపు నీరు చెరువుకు వెళ్లేందుకు నీటిపారుదల శాఖ పంట కాల్వ నిర్మించింది. ప్రస్తుతం శివరాత్రి ఐలయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా కన్నీలు పాతి వర్షపు నీరు చెరువుకు వెళ్లకుండా అడ్డుకొని పంట కాల్వను పూడ్చి వేస్తున్నారు. తన భూమిలో నీరు నిలుస్తున్నదని అధికారులు తగు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన తాలిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 202లో పూర్వీకుల నుండి సంక్రమించిన 1.10 ఎకరంలో భూమి కి రైతుబంధు అందుతుందని తన భూమి లేదని దయాధులు చెబుతున్నారని, అట్టి భూమికి హద్దులు చూపించి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దేవరుప్పల మండలం నిర్మల గ్రామానికి చెందిన దూదేకుల జమాల్ సర్వేనెంబర్ 260లో 20 గుంటలు 290 లో 20 గుంటలు పాత పుస్తకంలో నమోదుగా ఉన్నదని కొత్త పుస్తకంలో ఎక్కించి ఇవ్వాలని దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. గృహనిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏర్పాట్లను పర్యవేక్షించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. సీజనల్, వైరల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే చేపట్టాలన్నారు. వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు. సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన సంఘటన్ సృజన్ అభియాన్

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 13న స్థానిక ఉషోదయ కన్వెన్షన్, సిద్దిపేట్ రోడ్ పసరమడ్ల స్టేజ్ లో సంఘటన్ సృజన్ అభియాన్ తుది దశ సమావేశం విజయవంతంగా జరిగింది. టీపీసీసీ ఆదేశాల మేరకు జరుగుతున్న "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం చివరి రోజు సమావేశం జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు శ్రీ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకులు ఎం.డి. అవేజ్ , అరుణ్, హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, పరిశీలకులు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న నాయకులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి వ్యక్తిగత అభిప్రాయాలను సేకరించారు. అదేవిధంగా సివిల్ సొసైటీ సంఘాల ప్రతినిధులు, సామాజిక సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై పార్టీ బలోపేతం, సామాజిక సమతుల్యత, నాయకత్వ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయిలో పార్టీ నిర్మాణానికి అవసరమైన నాయకత్వ ఎంపికపై పరిశీలకులు సమగ్ర సమీక్ష నిర్వహించారు. సేకరించిన అభిప్రాయాలను, దరఖాస్తులను టీపీసీసీకి సమర్పించనున్నట్లు పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, తాజా, మాజీ చైర్మన్లు, మండల కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.





## 'స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి'

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మేడ్చల్ నియోజకవర్గంలో ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నింబల్కర్ తో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అబ్జర్వర్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర పాల్గొన్నారు. సింగపురం ఇందిర మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐక్యతతో ముందుకు వెళ్లాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోట కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లపై ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ, జిల్లా నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## ప్రజల అభిప్రాయాలే కాంగ్రెస్ లక్ష్యం..!

- ప్రజల నుంచి వచ్చిన వారే నాయకులు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా అంబార్పెట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ , టీపీసీసీ అబ్జర్వర్ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్ - తెలంగాణ కార్యక్రమం భాగంగా ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నాయకత్వ ఎంపికలో ప్రజల భాగస్వామ్యం, అంతర్గత ప్రజాస్వామ్య సుస్థిరత వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలోంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఏఐసీసీ అబ్జర్వర్లు స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. నాయకుల అభిప్రాయాలను సేకరించి, టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిక సమర్పిస్తాం. ఈ విధానం పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచడమే లక్ష్యం, అని అన్నారు. టీపీసీసీ అబ్జర్వర్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఈ కార్యక్రమం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తెస్తుంది. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల అభిప్రాయాలను గౌరవించే పార్టీ. ప్రజలే నాయకులను నిర్ణయించాలి అన్న స్ఫూర్తితో పార్టీ ముందుకు సాగుతుంది," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త మారం శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. భార్గవ్, సునీల్, నాగరాజు, సోమయ్య, పులి గణేష్, అబ్బాస్ అలీ పాల్గొన్నారు.



## డీసీసీ పదవి కోసం అభిప్రాయ సేకరణ

పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : హన్మకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు వేలేరు, ధర్మసాగర్ మండలాలతో పాటు వివిధ మండలాల ముఖ్యులు హాజరయ్యారు. హన్మకొండ జిల్లా అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ చేస్తున్న క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఏఐసిసి, టీపిసిసి ప్రతినిధులు నవజ్యోతి పట్నాయక్ పాల్గొన్నారు. వారికి వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341